## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు..తొలగిన విద్యుత్ సమస్యలు



**జహీరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలంలోని చందర్ నాయక్ తండా ప్రజలు విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో తండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో తండా వాసుల సమస్యలు దూరం అయ్యాయి. ఏఐటీఫ్ ఆల్ ఇండియా గిరిజన సమాఖ్య ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవార్ బృందం గత కొన్ని రోజుల నుంచి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, విద్యుత్ శాఖ ఎస్సీ, డీఈలకు వినతి పత్రం సమర్పించారు. మంత్రి, ఎంపిల ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు తండాలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో తండా వాసు సంబర పడుతున్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నవోదయలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**వర్గల్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయలో ఖాళీగా ఉన్న 9వ తరగతి, 11వ తరగతిలో సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నవోదయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2025-26 విద్యాసంవత్సరంలో 9వ తరగతికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ప్రస్తుతం 8వ తరగతి చదువుతూ ఉండాలని, 2010 మే నుండి 2012 జులై మధ్య జన్మించి ఉండాలన్నారు. 11వ తరగతిలో ప్రవేశం కోరే అభ్యర్థులు ప్రస్తుతం 10వ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలో చదువుతూ ఉండాలని, 2008 జూన్ నుండి 2010 జులై మధ్య జన్మించి ఉండాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏదైనా ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 9, 11వ తరగతులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 2025 ఫిబ్రవరి 8వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు.

## నేటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**-ఉత్సవాలకు ముస్తాబైన కేతకి ఆలయం**

**ఝరాసంగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** దసరా పర్వదినాలను పురస్కరించుకుని ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కొనసాగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వర ఆలయం ముస్తాబయింది. 3వ తేదీ నుంచి ప్రతి నిత్యం ఉదయం ప్రాత కాలమున అమ్మవారికి అభిషేక అలంకరాము, ఉదయం 9.30 గంటల నుంచి భక్తులచే గణపతి పూజ చతుష్టి సమత అవరణార్చనలు, లలిత హోమం చేయించడం జరుగుతుందని ఆలయ ఈఓ శశిధర్ పేర్కొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులు ఒక రోజు శ్రీ చక్ర సవరణ పూర్వక అభిషేక సహిత అలంకారణాల అర్చనకు 516 రూపాయలు, మూడు రోజులకు 1516 రూపాయలు, పాడ్యమి నుంచి దశమి వరకు (10 రోజులకు) 5016రూపాయలు, ప్రతి రోజు లలిత సహస్రనామ పారాయణము (10 రోజులకు) 5016 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు.

**అమ్మవారి అలంకరణ...**

దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని నిత్యం రోజుకో తీరుగా అమ్మవారిని అలంకరించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. 3న పాడ్యమిఎని పురస్కరించుకుఎని అమ్మవారిని పసుపు రంగు చీరతో శ్రీ మంగళగౌరి దేవిగా, 4న నీలవర్ణం చీరతో శ్రీ గాయత్రి దేవిగా, 5న క్రీం (గంధం) రంగుతో చీరతో శ్రీ అన్నపూర్ణ దేవిగా, 6న ఆకుపచ్చ రంగు చీరతో శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా, 7న గులాబా రంగు చీరతో శ్రీ మహాలక్ష్మి దేవిగా, 8న వైలెట్ రంగు చీరతో శ్రీ చాముండేశ్వరి దేవిగా, 9న తలుపు రంగు చీరతో శ్రీ మహా సరస్వతి మాతగా, 10న ఎరుపు రంగు చీరతో శ్రీ దుర్గాదేవిగా, 11న మెరూన్ రంగు చీరతో శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, 12న పీతవర్ణం (బంగారు వర్ణం) రంగు చీరతో శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారిని అలంకరించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

### ముస్తాబైన విద్యాధరి క్షేత్రం



విద్యుత్ దీపాలతో అలంకరించిన శ్రీవిద్యాధరి క్షేత్రం (ఇన్‌సెట్‌లో శ్రీ విద్యాసరస్వతి అమ్మవారు)

**వర్గల్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీవిద్యా సరస్వతి శనైశ్చరాలయం శరన్నవరాత్ర మహోత్సవాలకు ముస్తాబైంది. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఈనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించే ఈ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 3వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు గణపతి పూజ, అమ్మవారికి అభిషేకం, 9 గంటలకు పుణ్యాహవాచనం, రక్షాబంధనం, దీక్షాధారణ, ఋత్విగ్వరణం, అంకురారోపణం, అఖండ దీప స్థాపన, కలశ స్థాపన, చతుషష్ట్యుపచార పూజ, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శరన్నవరాత్ర మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

**-రేంజ్ అటవీ అధికారి వినాయక్**



గజ్వేల్ రేంజ్ అటవీ అధికారికి మొక్కను అందజేస్తున్న నర్సా రెడ్డి

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** భవిష్యత్తు తరాలకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్ స్పష్టం చేశారు. బుధవారం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో కోమటిబండ అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ చల్లిన సందర్భంగా డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రోజు రోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యత చేపట్టాలని సూచించారు. భూమి, వాయు, నీటి కాలుష్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యంగా దృష్టి సారించి జనుము లేదా దూదితో తయారుచేసిన బట్ట బ్యాగులను వినియోగించాలని కోరారు. సకాలంలో వర్షాలు పడడానికి సీడ్ బాల్స్ చల్లడం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ చైర్మన్ మతీన్, నాచగిరి క్షేత్ర మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ నిర్వాహకులు సిద్ధి నవీన్, గంగిశెట్టి ఉమేష్, బుస్స నితీష్, ఉపనపల చంద్రశేఖర్, సిద్దేశ్వర్, ఉప్పల కృష్ణమూర్తి, హనుమాన్ శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, రామచంద్రం, గంగ రమేష్, కాశినాథ్, బెల్దె శంకర్, బండ శ్రీనివాస్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ, పడకంటి రవి, కాంగ్రెస్ నాయకులు రాములుగౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచానికి ఆదర్శప్రాయుడు మహాత్మాగాంధీ

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడు,జాతిపిత మహత్మ గాంధీ అని పటాన్‌చెరు ఎమ్మెల్యేగూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మహత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్‌లో గల మహత్మ గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళ్ళు అర్పించారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన పారిశుద్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పారిశుద్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటి కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహరెడ్డి, సినియర్ నాయకులు అప్జల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రికి ముస్తాబైన ఏడుపాయల క్షేత్రం

-9రోజులు 9 రూపాల్లో వనదుర్గమ్మ దర్శనం
-ఉత్సవాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు
-భక్తులకు సకల సౌకర్యాల కల్పించాం-ఈఓ చంద్రశేఖర్



శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన గోకుల్ షెడ్ (ఇన్‌సెట్‌లో వనదుర్గా భవాని మాత)

**పాపన్నపేట, అక్టోబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత పుణ్యక్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఆలయ పరిసరాలను, ఆలయం అందంగా ముస్తాబయింది. ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. 9 రోజుల పాటు అమ్మవారి రోజుకో రూపంలో భక్తులకు దర్శనమివ్వనుంది. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజైన గురువారం శ్రీబాలా త్రిపుర సుందరీ దేవిగా ముందురు పసుపు రంగు పట్టు వస్త్రంతో అమ్మవారిని అలంకరించి వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సైతం ప్రత్యేక రూపంలో విశేష అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్ఠించుకుని భాజా భజంత్రీలు, భజనలు చేస్తూ వన దుర్గమ్మను స్మరిస్తూ శోభాయాత్రతో ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో వేద మంత్రాలు వల్లిస్తూ అమ్మవారిని ప్రతిష్ఠించనున్నారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి గణపతి పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, రుత్వీకరణ, కలశ స్థాపన, దేవి శతుష్ట ఉపవాచ సహిత రోజోపచార పూజలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈఓ చంద్రశేఖర్ తగు సౌకర్యాలు కల్పించారు. ఈ నెల 3వ తారీఖు నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే శరన్నతవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు, భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు 251 రూపాలు చెల్లించి రశీదును పొందాలని, తొమ్మిది రోజుల పాటు గోత్ర నామార్చన కొరకు 1116 రూపాయాలు చెల్లించాల్సి ఉంటుందని ఈఓ చంద్రశేఖర్ తెలిపారు.



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ప్రజాక్షేత్రంలో మతిభ్రమించి మాట్లాడవద్దు

**-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):** ప్రజా క్షేత్రంలో మాట్లాడుతున్నప్పుడు మతి భ్రమించి కాకుండా ఆలోచించి మాట్లాడాలని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మైనంపల్లి హనుమంతరావును హెచ్చరించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు నాలుక ఉందని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులపై ఎలా పడితే అలా మాట్లాడితే నోటికి తాళం వేస్తామని హెచ్చరించారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి, నీ మెదక్ నియోజకవర్గంలో చేసి చూపెట్టు అని, ప్రభుత్వం నీదే కదా చేతనైతే అభివృద్ధి చేయమని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.170కోట్లు విడుదలచేయగా వాటిని రద్దుచేసి కొడంగల్‌కు తరలించారన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే రూ.170 కోట్లను గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు మంజూరు చేయించాలన్నారు. మైనంపల్లి హనుమంతరావు నిర్వాసితులపై మొసలి కన్నీరు కార్చడం ఆపి మీకు దమ్ముంటే పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీలను నిర్వాసితులకు అందించాలన్నారు. ఇకనుంచి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 155వ గాంధీ జయంతి

**పటాన్‌చెరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరబాద్‌లో బుధవారం మహత్మ గాంధీ 155వ జయంతిని నిరాడంబరంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి ఘన నివాళ్ళు అర్పించారు. గాంధీజీ బోధించిన అహింస,సత్యం,సరళతల శాశ్వతమైన వారసత్వం, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలలో ప్రతి ధ్వనిస్తూనే ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. గీతం హైదరబాద్ ఉప కులపతి డీఎస్‌రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇంచార్జీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం రెజా, పూర్వ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీఏ రామారావు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బందన్ కుమార్ మిశ్రా, గీతం ఎస్టేట్ అధికారి డిపివీ మోహన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సిఐ ప్రవీణ్‌రెడ్డి

**పటాన్‌చెరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** తాగడం, ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడుపరాదని, కచ్చితంగా డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని పటాన్‌చెరు సిఐ ప్రవీణ్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు డిసిఎం వర్కర్స్ యూనియన్(సిఐటియూ) ఆధ్వర్యంలో జరిగిన పట్టణ డీసీఎం డ్రైవర్ల సమావేశంలో పాల్గొన్న సిఐ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం తాగి, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అలా చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని,అనేకమంది జీవితాలు కోల్పోతున్నారని, అలాగే అనేక కుటుంబాలు రోడ్డుపాలు అవుతున్నాయని డ్రైవింగ్ చేసేటప్పుడు, ఎప్పుడూ కూడ తమ కోసం కుటుంబసభ్యులు ఎదురు చూస్తున్నారనే విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని సూచించారు.అలాగే వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపరాదని, అలాగే వాహనాలకు ఇన్స్‌రెన్స్, ఇతర ఫిట్‌నేస్‌లను ఎప్పటికప్పుడు పూర్తి చేయించుకోవాలన్నారు. సీఐటియూ రాష్ట్ర కమిటి సభ్యులు రాజయ్య మాట్లాడుతూ ట్రాన్స్ ఫోర్టు కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెండు ప్రభుత్వాలు ట్రాన్స్ ఫోర్టు కార్మికుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు వాజిద్ అలి,పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు,డీసీఎం డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ కృష్ణ మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే ఎదైన సాధించవచ్చన్నారు. సంఘం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గుర్తింపు కార్డులను డ్రైవర్లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆసిఫ్, డీసీఎం యూనియన్ నాయకులు ఋషి,అతిక్,జనార్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

**జెండా ఆవిష్కరణ**

అంతకు ముందు యూనియన్ జెండాను సీఐటియూ సీనియర్ నాయకులు ఎండి వాజిద్ అలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గానికి ఐక్యతే మహబలమని, కార్మికులందరూ సంఘటితంగా ఉంటేనే ఎద్దైన సాధించవచ్చన్నారు.

### ధనసిరిలో పారిశుధ్య కార్మికులకు సన్మానం

**జహీరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

నియోజవర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని ధనసిరి గ్రామంలో బుధవారం పారిశుధ్య కార్మికులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు కార్మికులు చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. కార్మికులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు మల్లయ్యస్వామి, డిసిసి ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నౌబాద్ జగన్, మాజీ సర్పంచ్ రాజు, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, గ్రామ ప్రముఖులు మల్లయ్యస్వామి, వీరేశం, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లిని విమర్శించే స్థాయి వంటేరుకు లేదు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**



మాట్లాడుతున్న తూంకుంట నర్సా రెడ్డి

**గజ్వేల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):** మైనంపల్లి హనుమంతరావును విమర్శించే స్థాయి వంటేరు ప్రతాప్‌రెడ్డికి లేదని డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి హెచ్చరించారు. బుధవారం గజ్వేల్‌లోని ఆయన నివాసంలో మాట్లాడుతూ వంటేరు ప్రతాప్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆయన తెలుసుకోవాలని, దౌల్తాపూర్ నుండి పాలు పోసుకుంటూ కట్టెలు అమ్ముకున్న ప్రతాప్‌రెడ్డికి ఈ రోజు కోట్ల సంపద ఎక్కడిదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గీతారెడ్డిని బ్రతిమిలాడి కాంట్రాక్టులు తీసుకున్నాడని, మాజీ ఎమ్మెల్యే సంజీవరావుకు తాగుడు నేర్పించి సంతకాలు చేయించుకొని అవినీతి సొమ్ము సంపాదించాడని అన్నారు. మైనంపల్లి హనుమంతరావు 2009లో గజ్వేల్ నియోజకవర్గంలో ఇద్దరు నేతలను కాదని వంటేరు ప్రతాప్‌రెడ్డికి తెలుగుదేశంలో టికెట్ ఇప్పించారని, ప్రతాప్‌రెడ్డి ఏ పార్టీలో ఉన్నా పార్టీ భూస్థాపితం అయిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు వంటేరు రెండుసార్లు చైర్మన్ పదవి అంట గట్టినా అతను టిఆర్ఎస్ పార్టీలోకి రాకముందు మామ అల్లునికి పంచాది పెట్టలేదా అని అన్నారు. మైనంపల్లి హనుమంతరావు నీకు రాజకీయ భిక్ష పెట్టారని, రాజకీయంలోకి రావడానికి కారణమైన మైనంపల్లి హనుమంతరావును విమర్శించడం సిగ్గుచేటన్నారు. గత పది సంవత్సరాలలో గజ్వేల్ నియోజకవర్గానికి కెసిఆర్ చేసిందేమీలేదని, ఇళ్ల లోన్‌ల గురించి ప్రొసిడింగ్ కాపీలు ఇచ్చి సాంక్షన్ అయ్యిందని చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కళ్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వడానికి కెసిఆర్‌కు సమయం లేదా గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 800 కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేయాలని అనుకుంటే ప్రతిపక్ష నేత, మాజీ సిఎం కెసిఆర్‌కు సమయం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ప్రొటోకాల్ ప్రకారం లబ్ధిదారులకు ఇవ్వాల్సివుండగా కెసిఆర్ సమయం కేటాయించకపోవడంతో ఈనెల 3వ తేదీ గురువారం మంత్రుల చేతులమీదుగా పంపిణీ చేయాల్సివుండగా వాయిదా పడిందని తెలిపారు.

**నేడు గజ్వేల్‌కు మంత్రులు రాక**

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వంటేరు నరేందర్‌రెడ్డి, పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేయనుండగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజ నర్సింహలు హాజరవుతున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి, ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొట్టమొదటి సారిగా గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి మంత్రులు హాజరు అవుతుండడంతో వివిధ మండలాల నుండి పెద్దఎత్తున బైక్ ర్యాలీ, భారీగా రైతులను తరలిస్తుతన్నట్లు వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కారక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సుభాష్ చంద్రబోస్, మోహన్, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డి పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి పొన్నం, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## పర్యావరణ హితమే ప్రభుత్వ ధ్యేయం

**రవాణా,బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** పర్యావరణ హితమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మత్తడి సమీపంలో ప్రియదర్ గ్రీన్ ఎన్విరాన్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎకరం స్థలంలో 1 కోటి పదిలక్షల వ్యయంతో మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంటును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.ఈ ప్లాంట్‌ను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించడం చాలా గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు.ప్లాంట్ లోపల మొక్కలు పెంచి ఉద్యానవనంగా తీర్చి దిద్దుతామని అన్నారు.నిండిన సెప్టిక్ ట్యాంకులోని వ్యర్థాలతో ఎరువులు తయారు చేయడమే ఈ శుద్ధి ప్లాంట్ లక్ష్యమని తెలిపారు.అంతకు ముందు గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలిసి మంత్రి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే గాంధీ జంక్షన్ సుందరీకణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి,దివ్యాంగులకు ఐదుగురికి స్కూటీలను మంత్రి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్‌పర్సన్ ఐలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, టిపిసిసి నెంబర్ కేడం లింగమూర్తి, కౌన్సిలర్ చిత్తారి పద్మా రవీందర్,ప్రాజెక్ట్ ఆఫీసర్ రవికుమార్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



మహత్మగాంధీ విగ్రహనికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ కార్యలయం ప్రాంగణంలోని మహత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్, జిల్లాపరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరి, జడ్పీసిఇఓ జానకిరెడ్డిలు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి మాట్లాడుతూ మహత్మాగాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారని అన్నారు. డిప్యూటి సిఇఓ స్వప్న జిల్లా పరిషత్ ఉద్యోగులు,వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటిన డిఎస్‌పి, సిఐలు...**

**ఝరాసంగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఝరాసంగంలోని బిసి బాలుర వసతి గృహం విద్యార్థులు శ్రమదానం చేశారు. ప్లాస్టిక్ నిషేదంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. ఝరాసంగంలోని పోలీసు ఠాణాలో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతులు మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి సుధాకర్, పశు వైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి ఏపిఓ రాజ్‌కుమార్, బిసి వసతి గృహం మెట్రిన్ శారత పంచాయితీ కార్యదర్శి సరస్వతి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, మాజీ సర్పంచ్ పెంటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజలకు జిఎంఆర్ బతుకమ్మ శుభాకాంక్షలు

**పటాన్‌చెరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. మహిళలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.

### రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు తావులేదు : మాజీ ఎమ్మెల్యే

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 2,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు ఆక్షేపణీయమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.మంత్రి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు.కేటిఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై న్యాయ పరంగా ముందుకు వెళ్ళామని తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే సతీష్ డిమాండ్ చేశారు.ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థుల మీద దాడికి వాడుకోవడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని అభివర్ణించారు.రాజకీయాలకు దూరంగా ఉండే సిని ప్రముఖుల జీవితాలని వ్యక్తిగత విషయాలను గౌరవించాలని,బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా ఇతర మహిళలపై వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు.రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదని తిరిగి భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలకు ఆస్కారం ఇవ్వకూడదని, వ్యవస్థలో ఉన్న లోటు పాట్ల గురించి మాట్లాడాలి తప్ప సమాజానికి ఆదర్శంగా ఉండాలే తప్పా ఇలా మంత్రి చేసిన ఆరోపణల వల్ల కేటిఆర్ కుటుంబ సభ్యులు బాధపడతారని అర్థం కాలేదానని తోటి మహిళగా మీరు ఆలోచించారనని ప్రశ్నించారు.అధికార పార్టీ మంత్రి పదవిలో ఉండి బాధ్యతారాహితంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని ఉరితీయాలి

**-కెఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి**

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారానికి పాల్పడిన షరీఫ్(20) అనే మృగాన్ని బహిరంగంగా ఉరి తీయాలని కెఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బింగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ అత్యాచారానికి గురైన బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు కెఆర్‌పిఎస్ పోరాడుతుందని తెలిపారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించడానికి ఎమ్మెల్సీ మల్లేశం, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పటాన్‌చెరు కార్పోరేటర్ పుష్ప నగేష్‌లు గురువారం గ్రామానికి వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిందితున్ని శిక్షించి మహిళలకు రక్షణగా ఉంటుందనే సందేశం ఇవ్వాలని కోరారు.



భూనిర్వాసితులతో మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

## భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

### -గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**వర్గల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):** ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి హామీ ఇచ్చారు. గత పది రోజులుగా ఆందోళన చేస్తున్న భూనిర్వాసితుల వద్దకు బుధవారం వచ్చిన తూంకుంట నర్సారెడ్డి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నర్సారెడ్డి మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం వర్గల్ మండలకేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల నిర్మాణానికి రైతుల వద్ద నుండి 770 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కొని ఎకరానికి రూ.10 లక్షల పరిహారం తూతూ మంత్రంగా అందించి కోట్ల విలువైన భూములను టిజిఐఐసికి అప్పగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు అధికారులతో కుమ్మక్కై రైతులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా సంతకాలు సేకరించి భూములను లాక్కున్నారన్నారు. రైతులకు అందించిన పరిహారంలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, దాన్ని సరిచేసే విధంగా ప్రయత్నాలు చేస్తామన్నారు. అనర్హులకు పరిహారంతో పాటు ప్లాట్లు చెందినట్లు సమాచారం వచ్చిందని, వాటిని సమగ్ర సర్వేలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలరాజు, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా,బతుకమ్మ, వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే తలసాని



బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,అకో ్టబర్ 2 ప్రభాతవార్త:**
ఈ సంవత ్సరం తన పుట్టిన రోజు వేడుకలకు కార్యకర్తలు, అభిమానులు దూరంగా ఉండాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ పల్లిలోని తన కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. తమ సోదరుడు తలసాని శంకర్ యాదవ్‌ను కోల్పోయినందున ఈ నెల 6వ తేదీన తన పుట్టిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకంగా నిలిచే పండుగలను ప్రజలు గొప్పగా, సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి బతుకమ్మ,దేవీ నవరాత్రుల పూజలు జరగనున్నాయన్నారు. 9 రోజుల పాటు జరిగే బతుకమ్మ, నవరాత్రి వేడుకలు ప్రశంతంగా ఉతా ్సహంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కొలను లక్ష్మి, టీ.మహేశ్వరి, కురుమ హేమలత, మాజీ కారో ్పరేట ర్లు అత్తెల్లి అరుణ గౌడ్, శేషుకుమారి, బిఆర్ఎస్ ఆయా డివిజన్ల అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరిక్రిష్ణ, నాగులు, హన్మంత్‌రావ్, కొలను బాల్‌రెడ్డి, వెంకటేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ నగర్‌లో అన్నదానం చేసిన జంపనప్రతాప్



1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్,అకో ్టబర్ 2 ప్రభాతవార్త:** అమావాస్యను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ అలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, హ్యూమన్ పౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ బాంటియాలు ప్రారంభించారు. ప్రతి అమావాస్యకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అలయకమిటీ ఎసభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, మారుతీ గౌడ్, జహింగీర్,అశోక్,రామారావు, నరి ్సం హ్మ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




బోరబండ సైట్ 5లో స్వచ్ఛత యు సేవా కార్యాక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్.

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శుభ్రతతో పాటు సమాజం ఆరోగ్యవంతంగా ఉండే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. మంగళవారం జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని బోరబండలోని ఎన్ఆర్ఆర్‌పురం సైట్4,5 సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగల్ అజాజ్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛత యు కార్యక్రమంలో మొక్కలు నాటి స్వచ్ఛతపై స్థానికంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ విద్యారావు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ కుష్బు, జిల్లా అధికారి విజయ్, యాదగిరి, సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగల్ అజాజ్ బేగ్, నాయకులు మొగల్ కాశీం బేగ్, ఎమ్‌డి ఫరీదుద్దీన్, షేక్ సమీర్, అహ్మద్, జావేద్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బోరబండ బస్టాండు వద్ద, సైట్ 2లోని సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ కమిటి హాల్ వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా జాతిపిత గాంధీజీ జయంతి వేడుకలు



సిద్దిపేటలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రఘోత్తంరెడ్డి



చేర్యాలలో గాంధీకి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి




మున్సిపల్‌కార్యాలయంలో గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



ఎర్రవల్లిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



తునికిబొల్లారంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో జాతిపిత మహ్మాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల తో పాటు వివిధ కులసంఘాల్లో, యువజన సంఘాల్లో, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలువేసి దేశ స్వాతంత్రం కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

### పిఆర్‌టియు ఆధ్వర్యంలో...

ప్రపంచానికి అహింసా మార్గం ద్వారా పోరాటం అనే నూతన పంథాను తెలియజేసిన మహానుభావుడు గాంధీజీ అని ఎమ్మెల్సీ కూర రఘోత ్తంరెడ్డి అన్నారు. పిఆర్‌టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పాల్గొని జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటికి నేటీకి గాంధీజీ మార్గం దేశానికే కాదు ప్రపంచ దేశాలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర్‌శర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్కిరెడ్డి విజయ, అస లక్ష్మణ్, నర్రా భాస్కర్‌రెడ్డి, నీలం శ్రీనివాస్, అనిల్‌కుమార్, లక్ష్మీనారాయణ, వెంకట్రామ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజిరెడ్డి, పార్థసారథి, శ్రీనివాస్ గౌడ్, పవన్‌కుమార్‌గౌడ్, రాజిరెడ్డి, నర్సింహులు, గోనె పల్లి శ్రీను, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

స్వాతంత్ర ్య సమరయోధుడు మహాత్మాగాంధీ 155 జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.

పట్టణంలోని గాంధీ చౌక్‌లో గల ఆయన విగ్రహానికి పార్టీ నేతలు పూజల హరికృష్ణ, అత్తు, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మీ, గోపికృష్ణ, రియాజుద్దీన్, మహేందర్,సతీష్, గయాజొద్దీన్, మున్నా, సాంబమూర్తి, కవిత, వనజ, సంతోషి తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశ స్వాతత్ర్యం కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

### వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో..

సిద్దిపేట పట్టణ వాసవీ, వనతి క్లబ్ విభాగం ఆధ్వర్యం లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీచౌక్‌లోగల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మల్టిపుల్ గంప శ్రీనివాస్, ఐపిసి గంప కృష్ణమూర్తి, రీజియన్ చైర్మన్ మంకాల శ్రీనివాస్, వనజ, వాణి, మాధవి పాల్గొన్నారు.

### హరహర మహాదేవ క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

హరహర మహాదేవ క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీచౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు లింగ శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, లింగారెడ్డి పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో...

సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు కలకుంట్ల మల్లికార్జున్, బిఅర్ఎస్ నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### ఐఎంఏ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ...

గాంధీ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట ఐఎంఏ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గణేష్‌శెట్టి, కోశాధికారి డాక్టర్ ప్రణీత్, డాక్టర్ అరుణ్ సంతోష్, డాక్టర్ వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

### చేర్యాలలో...

**చేర్యాల, అక్టోబరు 2,ప్రభాతవార్త :** గాంధీ జయంతి వేడుకలను చేర్యాలలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం నాగేశ్వర్‌రావు, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర సయ్య, యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బూరగోని తిరుపతిగౌడ్ నాయకులు పి.సిద్దులుగౌడ్, ఇన్నారెడ్డి, పాక పరశురాములు, పి.మానస, బుడిగే శ్రీనివాస్, రాళ్లబండి పరిపూర్ణం, భూమిగారి రాజేందర్, పింజరి చంద్రం, పింజరి రాములు తదితరులు ఉన్నారు.

### చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో...

చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, సందుల సురేష్, తుమ్మలపల్లి లీలా, పి.సతీష్, కో-ఆప్షన్ సభ్యులు ఆరోగ్యరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సినియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా తడి, పొడిచెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని దుబ్బాక పట్టణంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యేసురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ కాల్వ నరేష్, నాయకులు రవిందర్ రెడ్డి, శ్రీకాంత్, నాయకలు పాల్గొన్నారు.

### అక్బర్‌పేటభూంపల్లిలో...

మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా అక్బర్‌పేట భూంపల్లిలో పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక బ్లాక్ అధ్యక్షుడు పాతూరి వెంటక స్వామిగౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట నాయకులు బాల్తె వెంకటేష్ యాదవ్, ప్రతాప్, మహిళ అధ్యక్షరాలు సుమలత, తాళ్ల అంజాగౌడ్, మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మమ్ముగౌడ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్‌లో...

**గజ్వేల్ టౌన్/మర్కుక్/ములుగు,అక్టోబర్ 2(ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధ వారం మహాత్మగాంధీ 155వ జయంతిని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, ఆర్‌పిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన పిసిసి కార్యదర్శి

మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవా రం పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యం లో గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవా లయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు గోపాల్‌రావు, ప్రభాకర్, నాయిని తిరుపతి, పట్టణ సేవాదళ్ అధ్యక్షుడు బాబా, కరుణాకర్, కీసర ప్రభాకర్, వెంకటేశం, ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మర్కుక్ మండలంలో...

మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎర్రవల్లిలో గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి, మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు పర్శరాములు, శేఖర్, నవీన్, కుంట యాదగిరి, రాంమోహన్‌రెడ్డి,కార్యదర్శి వికాస్‌రెడ్డి, కుంట బాలచంద్రం, సత్యం, స్వామి, బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ములుగు మండలంలో...

ములుగు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో గాంధీ విగ్రహానికి మాజీ ఏఎంసి చైర్మన్ పోచిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, నాయకులు ఏకంబర్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## పేద విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు



శంకర మఠంలో సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు.

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త :**
ఎంతో మంది పేద విద్యార్థులకు చదువుకోసం, నిరుద్యోగ మహిళలకు కుట్టు శిక్షణ వంటి సేవా కార్యక్రమాలను సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని బొందాడ గ్రూప్ చైర్మన్, మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొందాడ రాఘవేంద్రరావు అన్నారు. సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ 18వ వార్షికోత్సవ వేడుకలు మోతీనగర్ శంకరమఠంలో ఘనంగా నిర్వహించారు. 70ఏళ్ళకు పైబడిన పలువురు వయోవృద్దులు పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరు 18ఏళ్ళ క్రితం సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఎంతో మంది దాతల సహకారంతో ప్రతి ఏటా అక్టోబర్ 2వ తేదిన వార్షికోత్సవం నిర్వహించి నిరుపేద విద్యార్థుల చదువు కోసం సాయం చేయడం అంతేకాకుండా వైద్యం ఉపాధి వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ అల్లికలు, జూట్ బ్యాగుల తయారి వంటివి నేర్పించి కుట్టు మిషన్లను కూడా ఉచితంగా అందజేశారు. ఇందులో ముఖ్యంగా ఎస్ఎన్ భైరెడ్డి, సిఎస్ఆర్ మూర్తి, పిఎస్ మూర్తి, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, సీతారామయ్యలతో పాటు మరికొంత మంది ట్రస్ట్‌లో సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా భైరెడ్డి వనరులను సమకూర్చడంలో దాతల వద్ద విశేష కృషి చేస్తున్నారు. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులు నోట్‌బుక్కులు, వివిధ పాఠశాలల్లో మౌళిక వసతులకు ట్రస్ట్ ద్వారా కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా జిహెచ్ఎంసి కార్మికులకు కూడా వస్త్రాలు, వంట సామాగ్రి వంటి అందివ్వడం జరుగుతుంది. ఎంతోమంది పేద విద్యార్థులు ఈ ట్రస్ట్ ద్వారా అందే స్కాలర్‌షిప్‌లతో వారి చదువును కొనసాగిస్తున్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో దాదాపు 100మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్‌లను అందజేశారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మ వారి ఆలయాలు ముస్తాబు

**బేగంపేట అక్టోబరు 2,ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారి ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. జంట నగరాల పరిధిలోని అన్ని అమ్మ వారి దేవాలయాలతో పాటు దసరా శరన్నవరాత్రులు నిర్వహించేందుకు ఇప్పటికే మండపాల నిర్వహకులు అమ్మ వారి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో అమ్మవారి దసరా శరన్నవ రాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలాగే బేగంపేట లోని శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయం, మయూరి మార్గ్‌లోని శ్రీమహాలక్ష్మీ నల్లపోచమ్మ దేవాలయం, ప్రకాశంనగర్‌లోని శ్రీ భూలక్ష్మి దేవాలయం ఇలా అన్ని ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. దసరా ఉత్స వాల సందర్భంగా ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించడంతో పాటు వివిధ రకాలైన పూలతో సుందరంగా ముస్తాబు చేసారు. అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ఆలయాల అధికారులు నిర్వహకులు ముందస్తు ఏర్పాట్లు చేసారు. అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తుండటంతో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలు, మండపాలకు తరలి రానున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్స వాలలో మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు రోజుకో రూపంలో కనిపించే అమ్మవారిని కన్నులారా వీక్షించి తరించనున్నారు.

## మద్యపాన నిషేదంపై శపథం

**అత్తాపూర్ అక్టోబరు2,ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ హైదరగూడ వాసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుభకార్యాలలో,దావత్‌లలో మద్యపానాన్ని నిషేదిస్తూ తీర్మానించారు. అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు,స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సమిష్టిగా దావతులలో మద్యపానం జోలికి వెళ్లరాదని,నిర్వాహకులు మద్యం సర్వ్ చేయరాదని శపథం చేశారు. పెళ్లిళ్ల డిన్నర్ల వంటి శుభకార్యాలు, దావత్‌లలో బహిరంగంగా మద్యపానం సేవించడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని యువతరంపై దుష్ప్రభావం చూపుతోందని రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఇది సమాజంపై కూడా చెడు ప్రభావం చూపుతోందని వక్తలు అన్నారు. ఆర్థిక స్తోమత ఉన్న దనవంతులు దావత్‌లో మద్యపానం పంపిణీ చేయడం వల్ల ఆర్థిక స్తోమత లేని పేద మధ్య తరగతి వాళ్లు కూడా అదే దారిలో వెళ్లి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని విచారం వ్యక్తం చేశారు. దావతులలో మందు బంద్ చైతన్య ఉద్యమం అత్తాపూర్ హైదర్‌గూడ నుంచి



ప్రారంభమైందని మొదట రంగారెడ్డి జిల్లాలో ఈ నిషేదం అమలుకు ఉద్యమిస్తామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,మేడం రామేశ్వర రావు,నారగూడెం మల్లారెడ్డి,మొంద్ర కొమురయ్య,వనం నరసింహ,చిట్టిగారి చిన్న నరేందర్,రాజ్ కుమార్,కార్పొరేటర్ సంగీత ,మాజీ కౌన్సిలర్ రవీందర్,రణభక్త సమాజం అధ్యక్షుడు మొంద్ర నరసింహ,బర్ల మల్లారెడ్డి,కొలను సుధాకర్,సాబాద విజయ్,శేఖర్ రెడ్డి,సామాజిక కార్యకర్త జర్నలిస్టు మేడం మధుసూధన్,రావుల జంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయంలో చండిహోమం



అన్నదానం చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**బేగంబజార్, అక్టోబర్ 2ప్రభాతవార్త:**
కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లైన్‌లోని చారిత్రాత్మకమైన నల్ల పోచమ్మ అమ్మ వారి దేవాలయంలో చండిహోమం,యజ్ఞపూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో సేనా ప్రతినిధులు శ్రీకాంత్,ప్రభు,రవి,విఠల్,అశీష్ తదితరులు పాల్గొన్నారు. కాగా పెద్దల అమావాస్య కావడంతో బుధవారం తెల్లవారు జామునుంచే పలు దేవాలయాలు,గోశాల వద్ద అన్నదానాలు, పండ్లు,పలహారాలు పేదలకు అందచేశారు.

## ప్రజల మన్ననలు అందుకున్న అధికారి శ్రీధర్‌గౌడ్

### - నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



నార్సింగి టిపిఓ శ్రీధర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, సిబ్బంది.

**నార్సింగి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపల్ టిపిఓ శ్రీధర్‌గౌడ్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఆయనకు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, సిబ్బంది ఘనంగా వీడ్కోలు తెలిపారు. అందరూ పుష్పగుచ్ఛాలిచ్చి శేష జీవితం ఆనందమయంగా, ఆరోగ్యంగా ఉండాలి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని, ఎక్కడ పని చేసినా అంకిత భావంతో పని చేసి ప్రజలకు మేలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. నార్సింగిలో మూడేళ్లుగా టిపిఓగా పని చేసిన శ్రీధర్‌గౌడ్ తన పనితీరుతో ప్రజల మన్ననలు అందుకున్న అధికారిగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యకమంలో మేనేజర్ యోగేష్, టిపిఎస్ హారిక, సిబ్బంది ముంగి మధు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

## పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

### మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో చివరి రోజు బుధవారం చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో ఆమె పాల్గొని చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు చెత్తను మూడు రకాలుగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. చెత్తను రోడ్లపై వేయొద్దన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ**

గాంధీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

### -బిజెపి మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ మంకిడి స్వామి



మాట్లాడుతున్న మంకిడి స్వామి

**రాయపోల్, అక్టోబరు 2, ప్రభాతవార్త :** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు మంత్రి కొండ సురేఖకి నూలు పొగుదండ వేయడంపై టీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తిలేదని బిజెపి మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల దుబ్బాక నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ వచ్చిన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు చేనేత కార్మికుల సమస్యలు తెలిపే విధంగా చేనేత నేతన్నలు వేసిన నూలు పొగుదండ ఆమె మెడలో వేశారని ఆ ఫోటోను టీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ట్రోల్ చేస్తున్నారని అన్నారు. అలానే టీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. వెంటనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసినవారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తీగుళ్ల చంద్రం, వంజరి సంతోష్‌కుమార్, దాచేపల్లి శంకర్, కుతాడి యాదగిరి, తీగుళ్ల స్వామి, ఆంజనేయులు, తిప్పని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజాన్ని నిర్మించాలి

### -కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి



కెవిపిఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మరాటి కృష్ణమూర్తి

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** స్వాతంత్రం సిద్ధించి 73 సంవత్సరాలు గడిచినా కుల వివక్షత అంతం కాలేదని, కుల రహిత సమాజాన్ని నిర్మించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని కెవిపిఎస్ డివిజన్ కార్యాలయంలో కెవిపిఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని కెవిపిఎస్ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ మనిషి మేదస్సు అంతరిక్షంలో అనేక ప్రయోగాలు చేస్తున్న మానవుడు సాటి మనిషిని మనిషిగా చూడని సమాజంలో మనం బతుకుతున్నామని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించి కుల రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ నాయకులు బచ్చలి కుమార్, రాజు, వెంకటచారి, రంగారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ



మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ అటను అడుతున్న మహిళలు

**కొండపాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను వివిధ రకాల పూలతో పేర్చి బుధవారం మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తంగెడు, గునుగు, కట్ల పువ్వులతో పాటు వివిధ రకాల పూలతో పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మలను ప్రధాన వీదులల్లో పెట్టి సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు వాన వేవుడు, రామ రామ, ఊయ్యాలో అంటు ఎన్నో రకాల బతుకమ్మ పాటలను పాడుతూ అడుతూ బతుకమ్మ అటను సంతోషంగా అడుకున్నారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మను వేసి వాయనం ఒకరికి ఒకరు పంచుకొని మొదటి రోజు పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కొండపాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలువేసి గాంధీజయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కొండపాక మండల ఐఒసిలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పరించారు. అదేవిధంగా కొండపాక, కుకునూరుపల్లి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు వాసరి లింగరావు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో కుకునూరుపల్లి, చిన్నకిష్టాపూర్, బొబ్బాయిపల్లి, కుకునూరుపల్లితో పాటు అన్ని గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కుకునూరుపల్లిలో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసిన నాయకులు

# కెసిఆర్, కెటిఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉన్న సిద్దిపేటలో కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు చీటికి మాటికి పనిగట్టుకొని వచ్చి వీధిరౌడీ, గూండాల వ్యవహరిస్తూ పనికి మాలిన చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ఎఎంసి మాజీ చైర్మన్ సాయిరాం, బిఆర్ఎస్ నేత గుండు భూపేష్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏ హోదాలో మైనంపల్లి సిద్దిపేటకువస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉండి అభివృద్ధి పనులకు నిధులు తీసుకొని రావాలి తప్ప చీటికిమాటికి వస్తూ కల్లు తాగిన కోతిల గంతులేసి వెళ్లడంకాదు నిధులు తీసుకొని వస్తే స్వాగతిస్తామన్నారు. 7 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేసిన తన్నీరు హరీష్‌రావుతోపాటు కెసిఆర్, కెటిఆర్‌లను పెట్రోల్ పోసి తగలబెడతానని అనుచిత వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. మరోసారి అర్థం, పర్థం లేకుండా ఆరోపణలు, విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సిద్దిపేటలో గూండా గిరి ప్రదర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మూసినది సుందరీకరణ పేరిట ప్రజలను రోడ్లపైవేస్తే ప్రజల ఉసురు తగులుతుందన్నారు. రాష్ట్రంలో అమరులకు ఎంత ఖ్యాతి ఉందో నిర్వాసితులంటే అంతే గౌరవం ఉందన్నారు. హరీష్‌రావుపై మరోసారి అరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.



మైనంపల్లి హనుమతరావుపై సీపీకి ఫిర్యాదు చేయడానికి వెళుతున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు

**మైనంపల్లి హన్మంతరావుపై చర్యలు తీసుకోవాలని సిపి కార్యాలయంలో వినతి పత్రం అందజేత**

తొగుటమండలం తుక్కాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, కెటిఆర్‌లపై అసభ్య పదజాలంతో దూషించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పెట్రోల్ పోసి హత్యచేయడానికి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

నగర బహిష్కరణకు గురై, నేరచరిత్ర, కలిగిన హన్మంతరావు అతని సహచరు లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, ఎడ్ల అరవీంద్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి ఆదరించిన కెసిఆర్‌ను మరిచిపోవద్దు

### -ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**గజ్వేల్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి కాలనీ వాసులతో కొన్ని విషయాలను ప్రస్థావించడం, దురదృష్టవశాత్తు వారు వాడిన భాష వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు ఇష్టంవచ్చినట్లు మాట్లాడడం మంచిపద్దతి కాదన్నారు. మీరు నిజంగా మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసివుంటే మీ నియోజకవర్గంలోని ప్రజలు మీరు ఏ పార్టీలో ఉన్నా గెలిపించుకునేవారని అన్నారు. టికెట్ల కోసం మీరు ఎన్నో పార్టీలు మారారని, గతంలో కెసిఆర్ మిమ్మల్ని ఆదరించిన విషయాన్ని మరిచిపోవద్దన్నారు. వ్యక్తిగతంగా ఏవరైనా వ్యక్తుల మీద కోపం ఉంటే దానిని ప్రజల మధ్యకు తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తే ప్రజలు తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా దళితబంధు ద్వారా కొల్గూరు గ్రామంలో ఉన్న 147 దళిత కుటుంబాలకు దళితబంధు అందించామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ముంపు గ్రామాల్లో ఏదో అన్యాయం జరిగిపోయిందని మీరు వచ్చి అనడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో మీరు ఇదే పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి కెసిఆర్ ప్రాజెక్టులు కడుతున్నప్పుడు పొగిడింది నిజం కాదా అన్నారు. 2018లో మల్లన్నసాగర్ భూసేకరణ జరుగుతున్నప్పుడు భూముల మార్కెట్‌విలువ దాదాపు 3 లక్షల నుండి 5లక్షలుగా ఉందని, కెసిఆర్ ముందు చూపుతో ఎవరికి అన్యాయం జరగవద్దనే ఉద్దేశ్యంతో ఎకరానికి రూ.6 లక్షలు ఇచ్చారన్నారు. మీరేమో అప్పుడు పట్టణంలో ఉండి ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ముంపు గ్రామాల్లో పర్యటించడం సరైంది కాదన్నారు. నిజానికి ఇంకో పది శాతం ముంపు గ్రామాల కుటుంబాలకు కొంత ప్యాకేజీ రాలేదని, ప్రభుత్వం రాగానే ఇస్తామని చెప్పామని, దురదృష్టవశాత్తు కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడంతో ప్యాకేజీలు ఇవ్వడం జరగలేదన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. కెసిఆర్‌ను విమర్శించే స్థాయి మైనంపల్లికి లేదని, ఇకనుంచి నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా కాలయాపన చేస్తూ ప్రతిపక్ష నాయకులపై గురి పెట్టడం కాదు అభివృద్ధి చేసి చూపించాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

# బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక పట్టణంలో పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం పేదలకు కళ్యాణ లక్ష్మి, సాదీ ముబారక్ చెక్కులను పంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర మహిళ మంత్రి కొండ సురేఖ దుబ్బాక పట్టణానికి రావడం జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎంపి రాఘునంధన్‌రావు సోదరి భావంతో నేతన్నలు నేచిన నూలు పోగుల దండను మంత్రి కొండ సురేఖకు భహుకరింస్తే బిఆర్ఎస్ నాయకులు తప్పుగా వక్రీకరించి సామాజీక మాద్యమాల్లో పోస్టు చేస్తు బిఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తుందని ఆరోపించారు. మంత్రిపై అనుచిత పోస్టులు పెట్టిన బిఆర్ఎస్ నాయకులకు మహిళలను గౌరవించే సంస్కృతి లేదన్నారు. మహిళ మంత్రి పట్ల అసభ్యంగా పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన ఇంక బిఆర్ఎస్ నాయకులకు సోయిరాలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోని మహిళ పట్ల గౌరవంగా నడుచుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు యేసురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకట స్వామి గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, నాయకులు, గడిల్ల జనార్ధన్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, సాయా గౌడ్, రవిందర్ రెడ్డి, శ్రీకాంత్, నాయకలు పాల్గొన్నారు.



గణేష్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**జగదేవ్‌పూర్/మర్కుక్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలం బిజి వెంకటాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పాటలు పాడుతూ ఆటలు ఆడి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి రాత్లావత్ బొద్దునాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరిగె స్వప్న, విద్యా వాలంటీర్ స్వరూప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గ్రామ కూడళ్లలో పెట్టి మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి చివరి రోజు సద్దుల బతుకమ్మతో గంగమ్మ ఒడికి గౌరమ్మను చేర్చడం జరుగుతందని తెలిపారు.

## అల్లాదుర్గం వేంకటేశ్వర ఆలయంలో చోరీ

**అల్లాదుర్గ, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వేంకటేశ్వర దేవాల యంలో చోరి జరిగింది. మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు వెంక టేశ్వర ఆలయంలో ఉన్న హుండీని పగుల గొట్టి అందులో డబ్బును దొంగిలించారు. బుధవారం పూజారి ఆలయానికి వెళ్లి చూసేసరికి దొంగలు పడిన విషయాన్ని తెలుసుకుని స్థానికులకు సమాచారం అందించారు. దీంతో స్థానికులు అల్లాదుర్గం హైవే రోడ్డుకు చేరుకుని రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఆలయంలో హుండీని పగులగొట్టి చోరీకి పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకుని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దేవాలయంలో ఉన్న సిసిఫుటేజ్‌ల ద్వారా చూస్తే ఒకరు ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలుసు ఒదని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.



అల్లాదుర్గం హైవే రోడ్డు పై ధర్నా చేస్తున్న స్థానిక ప్రజలు



ఎమ్మెల్యే రామలింగా రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి జయంతి వేడుకలు

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), అక్టోబరు 2, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గ దివంగత ఎమ్మెల్యే, ఉద్యమ నేతా సోలిపేట రామలింగా రెడ్డి జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలో జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎల్లా రెడ్డి, దుబ్బాక బిఆర్ఎస్ నాయకులు గన్నె భూంరెడ్డి, ఆస స్వామి, బండి రాజు, ర్యాకం శ్రీరాములు, పర్స కృష్ణ, పడాల నరేష్‌లు కలసి దుబ్బాక పట్టణంలో రెండు పడకల ఇండ్ల పరిసర ప్రాంతంలో రామలింగా రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అక్బర్‌పేటభూంపల్లి...**

అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని రామలింగా రెడ్డి స్వగ్రామమైన చిట్టాపూర్ గ్రామంలో సోలిపేట రామలింగారెడ్డి విగ్రహానికి తనయుడు రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీష్‌రెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామలింగా రెడ్డి ప్రజల క్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. మొదటి నుండి తను చనిపోయేంత వరకు ప్రజల మధ్య ఉన్నాడన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఒక కన్నైయితే మరో కన్ను ప్రజలు అనేవాడన్నారు. నియోజకవర్గ ప్రజలు అంటే ఆయనకు ఎంతో ప్రతీ అన్నారు. వీరి వెంట మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు పంజాల శ్రీనివాస్, పోతనక రాజయ్య, కాముని నర్సింలు, జీడిపల్లి కిషన్, పాపని సురేష్ గౌడ్, సంద సిద్దిరాములు, వంజరి శ్రీనివాస్, జీడిపల్లి శ్రీనివాస్, ర్యాకం శంకర్, కమటం స్వామి, భాస్కర్, స్వామి తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 2 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని 10వ వార్డుకు చెందిన డీకొండ మేరవాణి కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతిచెందింది. ఆమె భర్త డీకొండ శ్రీనివాస్ రెండు సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ మిత్రులు అందరు కలిసి వాణి అంత్యక్రియల నిమిత్తం రూ.28వేల ఆర్థిక సహాయం అందించారు. సహాయం అందించిన వారిలో గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, గుర్రం శ్రీకాంత్‌చౌదరి, కొట్టాల శ్రీనివాస్, పెద్దూరి శ్రీను, యాట ఆంజనేయులు, తండెల్లపల్లి భగవంతుచారి, దొంతుల ఆనంద్, కొండాపురం యాదగిరి, పడిదం మహేందర్‌రెడ్డి, గుర్రం తులసీదాస్, రాజు, ఆంజనేయులు గౌడ్, జంగం ప్రవీణ్‌గౌడ్, కొలిశాల ఉపేందర్‌గౌడ్ ఉన్నారు.

## దుబ్బాకలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**దుబ్బాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకుని దుబ్బాక పట్టణంలో గాంధీ విగ్రహానికి దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా రెడ్డి, కమిషనర్ రమేష్ కుమార్ కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ధర్మాజీపేట వార్డులో గాంధీ విగ్రహాని ఛైర్‌పర్సన్ గన్నె వనితారెడ్డి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల స్వామి, దీవిటి కనకయ్య, దుబ్బాక బాలకిషన్ గౌడ్, ఆస స్వామి, జిల్లా ఉపాధ్యాక్షుడు ఎల్లా రెడ్డి, రోట్టె రాజమల్లు పంతులు, ర్యాకం శ్రీరాములు, విష్ణ వర్ధన్ రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూల మాల వేస్తున్న వనితా రెడ్డి తదితరులు





## ఘనంగా లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బిపు మచ్చేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాల్‌బాహదూర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు, రాష్ట్ర ఆత్మ కమిటి మాజీ డైరెక్టర్ అనుముల మారుతి, మాజీ జడ్పీటిసిసభ్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ యంఏ బాషిత్, కృష్ణాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు, సాగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి అంజయ్య సాగర్, నారాయణఖేడ్, కంగ్టి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు వడ్ల ప్రభాకర్, ఎస్కి గంగారం ముదిరాజ్, కృష్ణపురం మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నారాయణఖేడ్ గీత సహకార సంఘం డైరెక్టర్ శంకర్‌గౌడ్, అనుముల తుకారం, శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు.

## నేడు వాహనాల వేలం : ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 2,ప్రభాతవార్త:** వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈనెల 3న, సంగారెడ్డిలోని ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో వేలం వేయడం జరుగుతుందని సంగారెడ్డి ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా ఒకప్రకటనలో తెలిపారు. ఇందులో ఒకటి ఫోర్‌విల్లర్ వాహనం, మరొకటి ద్విచక్ర (టూవిల్లర్)వాహనంలు ఉన్నాయని అన్నారు.వాహనాల వేలం ఉదయం 11గంటలకు జరుగుతుందని సి.ఐ.నజీర్‌పాషా తెలిపారు. అసక్తిగల వారు వేలంలో పాల్గొనవచ్చునని అన్నారు.

## ఘనంగా బాపూజీ జయంతి



గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేస్తున్న మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో బుధవారం జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు తదితరులు గాంధీ మహాత్ముని జయంతి వేడుకల్లో పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారెడ్డి, మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్‌లు, వార్డు అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**



గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌నేతలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నర్సాపూర్‌లోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి శ్రీనివాస్‌గుప్త, పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఎంపిపి లలిత నర్సింగ్‌నాయక్, మండల అధ్యక్షుడు మల్లేషం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజెపి పార్టీ ఆధ్వర్యంలో...**



గాంధీవిగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించిన బిజెపి నేతలు

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించకొని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, ఓబిసి రాష్ట్ర నాయకులు పెద్దరమేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షులు నీలి నాగేశ్, తదితరులు నర్సాపూర్‌లోని జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళుర్పించారు. అనంతరం వారందరు ఖాధీ వస్త్రాలను కొనుగోలు చేయడం జరిగంది.

**పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో...**

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించకొని పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ మండల అధక్షులు లక్ష్మినారాయణ, అసోసియేట్ అధ్యక్షులు ఇంతియాజ్‌ఖాన్, కార్యదర్శి కమ్మరి రవి, నాయకులు వీరేశం, లాలూనాయక్, ప్రసన్నకుమార్, భీమ్లా, పంతులు, చందర్, చెన్నా, జేత్య, సత్యనారాయణ, రాములు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్డీవో కార్యాలయంలో...**

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించకొని నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నర్సాపూర్‌లోని పలు ప్రజా సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గాందీజీకీ నివాళులర్పించారు. నర్సాపూర్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపకున్నారు.



గాంధీ జీ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పిస్తున్న ఆర్డీవో



చౌటకూరులో గాంధీ జయంతి వేడుకల దృశ్యం



కారముంగిలో...



రామాయంపేటలో గాంధీకి నివాళులర్పిస్తున్న జితేందర్‌గౌడ్



బాపూజీకి నివాళులర్పిస్తున్న వైశ్య సంఘం నాయకులు



సంగారెడ్డిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపి, మాజీ ఎంపిలు



జహీరాబాద్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి

# గ్రామ గ్రామాన మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకలకు ఎంపి రఘునందన్ రావు, మాజీ ఎంపి బిబి పాటిల్, పార్టీ జిల్లా అధ్యక్షు రాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కానవస్తోందని, పట్టణవాసులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహా రెడ్డి, పోచారరం రాములు, డాక్టర్ రాజు గౌడ్, కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, రమేష్, మాణిక్‌రావు, రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, రాజశేఖర్‌రెడ్డి, దోమల విజయకుమార్, ద్వారకా రవి, కోవూరు సంగమేశ్వర్, జగన్ వేణుమాధవ్, తులసిరెడ్డి, నరేన్ పాండే, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, మల్లేశం, మురళీదర్‌రెడ్డి, బసవరాజ్ పాటిల్, బుర్ర ప్రవీణ్ యాదవ్, సాయిరెడ్డి, రాము, రవిశంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గాందీ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. జాతిపిత మహాత్మా అహింసతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన తీరును ఆర్య వైశ్య సంఘం నాయకులు వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మునిగేలా మాణిక్ ప్రభు గుప్తా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటగిరి సతీస్‌గుప్తా, పట్టణ అధ్యక్షులు దారం కృష్ణమూర్తిగుప్తా, ప్రధాన కార్యదర్శి దారం వీరేశలింగం గుప్తా, కోశాధికారి బాధులు గాం నగేష్‌గుప్తా, సంఘం నాయకులు ముత్యం హనుమాన్లు గుప్తా, సాంబయ్యగారి నారాయణగుప్తా, ఆత్మకూరు చంద్రశేఖర్‌రాజు గుప్తా, పంతంగి రమేష్ గుప్తా, కాటేపల్లి భూషణం గుప్తా, ఇంపాక్ట్ ప్రతినిధి సంతోష్ గుప్తా, సాయిసంగేమేశ్వర్, దారం విజయ్, అర్థం కృష్ణ, కన్నయ్య గారి భూమయ్య, మిరియాల ప్రభాకర్, రతకంటి రవీందర్‌గుప్తా, కోటగిరి కన్నయ్య,బూస చేతన్ పాల్గొన్నారు.

**బూసారెడ్డిపల్లిలో...**

**మునిపల్లి, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండల పరిధి లోని బూసారెడ్డిపల్లిలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని పంచాయతీ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రత్యేక అధికారి మధుకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లికార్జునపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్ మండల నాయకులు వెంకట్‌రాములు, వీర్‌శెట్టి పాల్గొన్నారు.

**గ్రామ సభలో ఉపాధి హామి పనుల గుర్తింపు...**

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో చేపట్టాల్సిన పనులపై బుధవారం గ్రామ సభను నిర్వహించి పనులను గుర్తించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుమలత, డాక్టర్ దివ్య మాధురి, గ్రామస్థులు పాల్గొన్నారు.

**చౌటకూరు...**

**చౌటకూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను అధికారులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇదిలా ఉండగా పుల్కల్ మండలంలోని మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను సైతం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్కుల రాంరెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన అల్లాదుర్గంలో భారతీయ జనతాపార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని బస్టాండు ఆవరణలోని గాంధీ విగ్రహానికి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు ఆధ్వర్యంలో నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం అహింస మార్గంలో మహాత్మా గాంధీ పోరాడిని తీరును ఈ సందర్భంగా కాల రాములు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు నీలి రమేష్, శక్తి కేంద్రం ఇంచార్జి బాలరాజు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాగల్‌గిద్దలో ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు జయంతి వేడుకలను జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ/రామాయంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో మహాత్మ గాంధీ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని పూలతో అలంకరించారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలక వర్గం మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులుర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేమే యాదగిరి, సుందర్‌సింగ్, నాయకులు దేవుని రాజు, చింతల రాములు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వైశ్య సంఘం ఆధ్వర్యంలో....**

రామాయంపేట పట్టణంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మునికి నివాళులర్పించారు. పట్టణంలోని మహాత్మగాంధీ విగ్రాహానికి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేష్, కోశాధికారి గుండు సత్యనారాయణ, వాసవి మాత కార్యదర్శి ఎనిశెట్టి అశోక్, కోశాధికారి ఎర్రం శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**కెసిఆర్ కాలనీలో...**

రామాయంపేట పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీ (డబుల్ బెడ్ రూమ్)లో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షురాలు బాలమణి, ఎల్లా గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటరెడ్డి, డ్రక్ సభ్యులు షేఖ్ ఫరీద్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం, సొసైటీ చైర్మన్ మచెందర్, నాయకులు నామ రవికిరణ్, బండి మోహన్, యాకూబ్, అబ్దుల్లా, ప్రభు పాటిల్, అమిత్‌కుమార్, జగదీశ్వర్, శివప్ప, గణేష్, చంద్రయ్య, ఇబ్రహీం, మొహమ్మద్ అలీ, నర్సింహా రెడ్డి, అలీం, రుక్మొద్దిన్, అక్షయ్ దేశ్‌పాండే డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో...**

**శివ్వంపేట, అక్టోబరు 2(ప్రభాతవార్త) :** స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శివ్వంపేటతో పాటు ఆయా గ్రామలలో ఆయన చిత్రపటానికి పూలమలాలు వేసి నివాళులర్పించారు. గోమారం గ్రామంలో ఎమ్మెల్యే సునీతరెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకొని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగౌడ్, హన్మత్‌రెడ్డి, బిక్షపతి, వెంకట్‌రెడ్డి, సత్తిరెడ్డి, నర్సింహ రెడ్డి, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**రామచంద్రాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ బాలవిహార్ పార్కులో, ఓల్డ్ రామచంద్రాపురంలోని గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీనగర్ డివిజన్‌పరిధిలోని మ్యాక్ సొసైటీకాలనీలో గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామచంద్రాపురం డివిజన్ గాజుల బాబు చౌరస్తాలో గాంధీ విగ్రహానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ ఖదీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కాలనీ డైరెక్టరర్లు, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పిసిసి కార్యదర్శి షేక్ అబ్దుల్ గని, షేక్ అబ్దుల్ గఫార్, సయ్యద్ అక్బర్, ఎండి మోయిన్,రమేష్, విజజేందర్, అబ్దుల్, సత్తార్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు. బీహెచ్ఈఎల్ ప్రధాన గేటు ముందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి బీహెచ్ఈఎల్ ఈడి పూలమాలలువేసి నివాళులర్పించారు. లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఈడి కేబి రాజు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కంది జడ్పీహెచ్ఎస్‌లో స్వచ్ఛ భారత్ దివాస్

**కంది, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుధ కర్మాగారం ఎన్‌సిసి విద్యార్థులు మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గాంధీ జయంతిని పురష్కరించుకుని స్వచ్ఛ భారత్ దివస్‌ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్‌సిసి అధికారి చీలపల్లి విజయభాస్కట్ జండా ఊపి ప్రారంభించిన ర్యాలీలో ప్రజలకు స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. ర్యాలీలో విద్యార్థులు మన్ మే రకో ఏక్ సన, స్వచ్ఛ బనానా హై భారత్ అప్నా, స్వచ్ఛ తాక పాలన్ కరో దేశ్‌కో ఆగే బడాఓ లాంటి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టిని సారించాలని ఎన్‌సిసి అధికారంరి సిహెచ్ విజయభాస్కర్ సూచించారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి : ఎంపిడివో

**నర్సాపూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఆవంచ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆవంచ ప్రత్యేకాధికారి, ఎంపిడివో మధులత అన్నారు. నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బుధవారం ఆవంచలో గ్రామసభను నిర్వహించారు. ఈసందర్బంగా మ్రధులత మాట్లాడుతూ గ్రామంలో మహాత్మాగాంధీ ఉపాధీ హామీ పథకం ద్వార ఉపాధీ కూలీలకు ఉపాధీ కల్పించడం కోసం కొత్త పనులు ఐహెచ్‌హెచ్ఎల్ ఫారం ఫండ్స్ అగ్రియల్ వర్క్బలు ఉన్నాయని తెలిపారు. గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంతలు, కమ్యూనిటి సోక్ ఫిట్స్‌లు,బర్ల షెడ్ లు వంటి పనులు ఉన్నాయని తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.అంతేగాక గ్రామంలో స్వయం సహకార సంఘాల ద్వార గానుగు నూనె తయారీ పరిశ్రమలు ఏర్పాటుచేయడానికి కృషి చెస్తామన్నారు. గ్రామంలో యువకులు, పెద్దలు కలిసి గ్రామాన్ని అభివృద్దికి సహకరించాలని ప్రత్యేకాధికారి, ఎంపిడివో మధులత కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ రాజిపేట కరుణాకర్,గడీల నర్సింహ్మరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మన్నె సత్యనారాయణ, కరీమొద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, ఆశ వర్కర్ వెంకటలక్ష్మి,అంగన్‌వాడి టీచర్ పాపారాణి,జనార్ధన్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి, ఎంపిడివో మధులత

## మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు

**పటాన్‌చెరు,అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహాత్మగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని మున్సిపాలిటి పరిధిలోని పాత మున్సిపాలిటి బొల్లారం మున్సిపాలిటి ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులను మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ బాల్‌రెడ్డిలు అర్పించారు. అలాగే కొత్త మున్సిపాలిటి భవనంలోని గాంధీ చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం బొల్లారం మున్సిపాలిటికి ఎంతో సేవలు అందిస్తున్న పారిశుద్య కార్మికులను శాలువాతో సన్మానించి వాళ్లకి బెస్ట్ వర్కర్‌గా ప్రశంస పత్రాన్ని ఆయన అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనిల్‌కుమార్ రెడ్డి, కమిషనర్ మంగతయారు, కౌన్సిలర్లు ఆర్‌వో నర్సింలు,వార్డు ఆఫీసర్‌లు,బిల్ కలెక్టర్‌లు,మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

## పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లొంక తండాలో తండాకు చెందిన నారాయణ స్వామి భవాని మాత మాలాధారణ చేసి బుధవారం నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేను అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్, నాయకులు పండరి నాయక్, హరినాయక్, శివాజీ, నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**శివ్వంపేట, అక్టోబరు 2(ప్రభాతవార్త):** మండలంలోని దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కుల్ల అంజలి కుటుంబా కలహాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్త పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాంలో మాజి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగేశ్వరావు, మాజి సర్పంచ్ దుర్గేష్, నాయకులు కుల్ల నాగభూషణం, నర్సిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో బాగస్వాములు కావాలి

**నర్సాపూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని రక్షించి పర్యావరణ పరిరక్షణ లో బాగస్వాముల కావాలని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సూచించారు. బుదవారం ఏక్ పేడ్ మా కే నామ్ పై అనే కార్యక్రమంలో బాగంగా నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో మొక్కలు నాటె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతితిగా హాజరైన మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరువిధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొంటు మొక్కలతోనే పర్యావరణం బాగుంటుందని అన్నారు. పర్యావరణం బాగుంటే నే ప్రజలకు మంచి ఆక్సిజన్ లబించి ఎలాంటి రుగ్మతలురాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈమేరకు ఈ గురుకుల పాఠశాల ఆవరణ లో వారు మొక్కలునాటారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ రామకృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ రవి, మున్సిఫల్ మేనేజర్ మదుసూధన్, కౌన్సిలర్‌లు ఎరుకలి యాదగిరి, పంబళ్ళ రాంచందర్, నాయకులు కుమ్మరి నాగేశ్, పంబళ్ళ బిక్షపతి, లెక్చరర్‌లు మమత,శివశంకర్‌గౌడ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్లమురళీమోహన్, వార్డు అధికారులు పరుశురామ్‌రెడ్డి, ఉదయ్, శైలజ, రణదీప్ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, విధ్యార్థులు, మున్సిఫల్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



గిరిజన గురుకుల పాఠశాలలో మొక్కలు నాటిన అశోక్‌గౌడ్ తదితరులు



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపిడిఓ, తదితరులు

## హత్నూర మండలంలో మహాత్మాగాంధీ జయంతి

**హత్నూర అక్టోబరు 2, ప్రభాతవార్త:** మహత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం హత్నూర మండలంలోని వివిధ గ్రామాలలో గాంధీ జయంతిని నిర్వహించారు.మండలంలోని లింగాపూర్ గ్రామాలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్,పంచాయతీకార్యదర్శి.గ్రామస్థులతో కలిసి మహత్మగాందీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా గ్రామంలో స్వచ్చతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చర్ల మణిదీప్,సంధీప్ గౌరేష్,మల్లేశం, దుర్గయ్య,నర్సింలు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## మనూర్‌లో ఉత్సవాలకు ముస్తాబైన మండపం

**మనూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఈ నెల 3వ తేదీనుంచి నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని అమ్మవారిని 9 రోజుల పాటు పూజించేందుకు ప్రత్యేకంగా మండపాన్ని ఏర్పాటుచేసి రంగురంగు పూలతో అందంగా ముస్తాబు చేశారు. ఉత్సవాలను పురష్కరించుకుని గ్రామంలోని పెట్రోల్ బంక్ నుంచి ఎస్‌బిఐ బ్యాంక్ వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండపానికి చేరేదారిలో మామిడి తోరణాలు, కాషాయ జండాలను, స్వాగతం తోరణాలను ఏర్పాటు చేశారు. ప్రతి సారి లాగే ఈ మారు సైతం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటి బాధ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి జయంతి

### -లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి వేడుకలను బుధవారం కుటుంబ సభ్యులు, లయన్స్ క్లబ్ బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కిష్టారెడ్డి జయంతిని పురష్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కిష్టారెడ్డి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు శిబిరంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, భోజిరెడ్డి, నర్సింగ్ చౌహాన్, సంజీవ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలు

**చౌటకూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భాభవ దినోత్సవ వేడుకలను బుధవారం జరుపుకున్నారు. కేవీపీఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి రాజు ఆధ్వర్యంలో మండలంలోని శివంపేట, లింగంపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జండాను ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు ఎదుర్కొంటున్న వివక్షపై పోరాడేందుకు కేవీపీఎస్ ఏర్పడిందని కేవీపీఎస్ నాయకులు గుర్తు చేసుకున్నారు. కొంత వరకు మార్పు వచ్చిందని, ఇంకా రావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు బైరు కరుణాకర్, బండని గంగారం పాల్గొన్నారు.